

ముందస్తు ఏర్పాట్లపై జేసీ అదితి సింగ్, కలెక్టర్


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 17 జనవరి 2025


ముగిసిన సంక్రాంతి సంబరాలు



4వ పేజీలో

### గుడ్ సమరిటన్‌గా యాక్సిడెంట్ బాధితులకు

# సహాయం అందించుదాం ప్రాణాలు కాపాడుదాం

**కడప, జనవరి 16, ప్రభాతవార్త :**

గుడ్ సమరిటన్‌గా యాక్సిడెంట్ బాధితులకు సహాయం అందించుదాం ప్రాణాలు కాపాడుదాం మని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో 36వ జాతీయ రవాణా భద్రత మాసోత్సవాలు,2025 పురస్కరించుకొని "దారి భద్రత ప్రచారం" (శ్రద్ధ వహించండి)" కరపత్రాలను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ 36వ జాతీయ రవాణా భద్రత మాసోత్సవాలు, 2025లో భాగంగా తేదీ 16.1.2025 నుండి 15.2.2025 వరకు మాసం రోజులపాటు" దారి భద్రత ప్రచారం" (శ్రద్ధ వహించండి)" ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గుడ్ సమరిటన్‌గా యాక్సిడెంట్ బాధితులకు సహాయం అందించుదాం ప్రాణాలు కాపాడుదామన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన గంట (గోల్డెన్ అవర్) లోపు బాధితులకు సరైన వైద్య చికిత్స అందించితే ప్రాణాలు కాపాడవచ్చునన్నారు. గుడ్ సమ రిటన్ రహదారి ప్రమాదాల బారిన పడిన క్షతగాత్రులకు నిస్వార్థంగా, స్వచ్ఛందంగా సహాయం అందించి, దగ్గరలోని హాస్పిటల్ కు చేర్చాలన్నారు. గుడ్ సమరిటన్‌కు రూ.5 వేలు వరకు నగదు బహుమతి మరియు ప్రశంసా పత్రం ఇవ్వబడును అని చెప్పారు. మోటారు వెహికల్ యాక్ట్,1988 లోని సెక్షన్ 134ఏ, సీఎంవి రూల్స్ 168 169ల ద్వారా చట్టబద్ధమైన రక్షణ "గుడ్ సమరిటన్ " లకు కల్పించబడిందన్నారు. బాధితుడికి, సహాయపడుట, ఎటువంటి సివిల్/చర్యలు ఉండవు, పోలీసు నుండి ఇబ్బందులు ఉండవు, హాస్పిటల్ వద్ద నిరీక్షించనవసరం లేదు, ఎటువంటి హాస్పిటల్ బిల్లులు మరియు మందుల ఖర్చులు అవసరం లేదు, అలాగే మీ వివరాలు తెలుపుట మీ ఇష్టం కంపల్సరీ కాదు అని అన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని, రాష్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ నేరం మని అన్నారు. సీట్ బెల్ట్ ధరించాలని, భద్రంగా గమ్యం చేరాలని అన్నారు. పరిమితికి మించి ఆటోలలో ప్రయాణించరాదన్నారు. పరిమితికి మించి విద్యార్థులను వాహనంలో ఎక్కించుకున్న, 60 సంవత్సరాలు వయసు దాటిన వారు డ్రైవింగ్ చేసిన, పర్మిట్ నిబంధనలను ఉల్లంఘించిన, మోటారు వాహన చట్టం సెక్షన్ 192(ఏ) ప్రకారం రూ.10వేలు జరిమానా మరియు జైలు శిక్ష విధించబడునన్నారు. సెల్ ఫోన్లో మాట్లాడుతూ వాహనం నడుపుట అత్యంత ప్రమాదకరమన్నారు. హెల్మెట్ ధారణ ప్రాణానికి రక్ష అన్నారు. అధిక వేగం అత్యంత ప్రమాదకరమని చెప్పారు. హెచ్చరిక/ జాగ్రత్తలను సూచించే గుర్తులను గమనించాలన్నారు. ట్రాఫిక్ గుర్తులు తప్పక పాటించవలసిన/ త్రించే సూచనలను తెలుసుకోవాలన్నారు. మితిమీరిన వేగం ప్రమాదాలకు మూలం మని, భద్రతే మన జీవితానికి నేస్తం, అది లేకుంటే జీవితం అస్తవ్యస్తం అవుతుందన్నారు. తొలుత 36వ జాతీయ రవాణా భద్రత మాసోత్సవాలు,2025 పురస్కరించుకొని " దారి భద్రత ప్రచారం" (శ్రద్ధ వహించండి)" కరపత్రాలను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జేసీ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు,



జడ్పి సీఈవో ఓబులమ్మ, కడప, జమ్మలమడుగు, బద్వేలు ఆర్డీఓలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, ఇంచార్జి సీపీవో హజ్రతయ్య, డిటిసి, రవాణా శాఖ సిబ్బంది, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయండి



**కడప, జనవరి 16, ప్రభాతవార్త :**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 18న మైదుకూరులో పర్యటించే అవకాశం ఉంది. అయితే ఇంకా అధికారికంగా మినిట్ టు మినిట్ అందాల్సి ఉంది. ఈ సందర్భంగా అధికారులందరు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని.. జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి జిల్లా అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు రానున్న సందర్భంగా గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ ఎస్ హాలులో ముందస్తు ఏర్పాట్లపై జేసీ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడులతో కలిసి జిల్లా అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు వివిధ బాధ్యతలను అప్పగించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా ప్రణాళికా బద్దంగా గట్టి ఏర్పాట్లు చేయాలని విధులను కేటాయించిన అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు.. పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. హెల్త్ క్యాంపులు, హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖాధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్, బ్యారికేడింగ్ తదితర ఏర్పాట్లను ఆర్అండ్‌బి అధికారులు పటిష్టంగా చేపట్టాలన్నారు. నిరంతర విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీడిసిఎల్ ఎస్ఈ రమణను ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లను పూర్తిచేసి విజయవంతం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పి సీఈవో ఓబులమ్మ, కడప, జమ్మలమడుగు, బద్వేలు ఆర్డీఓలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, ఇంచార్జి సీపీవో హజ్రతయ్య, డిఆర్డీఏ, డ్వామా, ఐసీడీఎస్ పీడిలు ఆనంద్ నాయక్, ఆది శేషా రెడ్డి, శ్రీలక్ష్మి, డిఎంఅండ్‌హెచ్ఓ డా. కె. నాగరాజు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, స్టెప్ సీఈవో సాయి గ్రెస్, డిపివో రాజ్యలక్ష్మి, ఆర్అండ్‌బి ఎస్ఈ చంద్రశేఖర్, పంచాయతీ రాజ్ ఎస్ఈ శ్రీనివాసరెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం ప్రసాద్‌రెడ్డి, తదితర అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాను స్వచ్ఛ జిల్లాగా రూపొందించేందుకు

# అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి





**కడప, జనవరి 16, ప్రభాతవార్త :**

స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా జిల్లాను స్వచ్ఛ జిల్లాగా రూపొందించేందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు.గురువారం సాయంత్రం విజయవాడ నుండి స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ అంశంలో తీసుకోవలసిన చర్యలపై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కె విజయ ఆనంద్ తో కలిసి రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు నారాయణ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో తీసుకోవలసిన చర్యలు, చేపట్టవలసిన కార్యచరణ పై దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర కా రూపొందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. ఆదిశగా మున్సిపాలిటీలలో, గ్రామాలలో పరిశుభ్రంగా చెత్త రహితంగా రూపొందించుకోవాలని కలెక్టర్లకు సూచించారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూఈ నెల నుండి వచ్చే 12 నెలల పాటు నెల కొక థీమ్ తో 12 మాసాలకు 12 థీమ్ లతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. జనవరి మాసంలో న్యూ ఇయర్ క్లీన్ స్టార్ థీమ్ తోను, ఫిబ్రవరి మాసంలో సోర్సు రిసోర్సు థీమ్ తోను, మార్చిలో అవాయిడ్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ - ప్రమోట్ రీయూజబుల్స్ థీమ్ తోను , ఏప్రిల్ లో ఇచెక్ థీమ్ తోను, మే లో నీరుమీరు థీమ్ తోను, జూన్ లో బీట్ ది హీట్ థీమ్ తోను, జులై లో ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్ థీమ్ తోను, ఆగస్టు లో మాన్ సూన్ హైజనిక్ థీమ్ తోను, సెప్టెంబరు లో గ్రీన్ ఏ.పి. థీమ్ తోను, అక్టోబరులో క్లీన్ ఎయిర్ థీమ్ తోను, నవంబరులో పెర్సనల్ కమ్యునిటీ హైజిన్ థీమ్ తోను మరియు డిశంబరు మాసంలో ఆపర్చునిటీస్ ఇన్ ఇన్విరాన్మెంట్ థీమ్ తోను ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, అధికారులతో స్వచ్ఛభారత్ అంశంపై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. ఇందులో భాగంగా ఐదు అంశాలను తీసుకొని ఒక షెడ్యూల్డ్ ను తయారు చేయాలన్నారు. అందులో గ్రామంలోపల, గ్రామం బయట చెత్త కుప్పలను గుర్తించి వాటిని తొలగించాలన్నారు. ఇందుకుగాను సంబంధిత అధికారులకు ఎలా చేయాలో ప్లాన్ ఆఫ్ యాక్షన్ రూపొందించాలన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు గుర్తించిన చెత్త కుప్పలను తొలగించాలని ఆదేశించారు. మురికి కాలువలను శుభ్రపరచాలని చెప్పారు. ఓహెచ్ఆర్ఎస్‌లను శుభ్రపరచాలన్నారు. అమృత్ సరోవర్ పథకం కింద ప్రతి మండలంలో రెండు గ్రామాలను గుర్తించి సంపూర్ణ పరిశుభ్రతను కల్పించడం వాకింగ్ ట్రాక్, పరిసరాలను శుభ్రం చేసుకోవాలని చెప్పారు. ప్రతి ఇంటి వద్ద వాడిన నీటిని బయటకు వెళ్లకుండా ఇనుకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈనెల 18వ తేదీన జరుగు స్వచ్ఛంద కార్యక్రమానికి పబ్లిక్ రిప్రెసెంటేటివ్స్ ను తప్పక ఆహ్వానించి పనిని ప్రారంభించాలని అన్నారు. అలాగే గతంలో ఉన్న స్థితి, మారిన స్థితిని ఫోటోలు తీసి డాక్యుమెంటేషన్ తయారు చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కడప కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరితోపాటు వీఆర్వో విశ్వేశ్వర నాయుడు, మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, జడ్పీ సీఈవో ఓబులమ్మ, డిపిఓ రాజ్యలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

### 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు

# పటిష్ట ఏర్పాట్లు చేయండి

**జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి**

**కడప, జనవరి 16, ప్రభాతవార్త :**



76వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలు నందు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు చేయాల్సిన ముందస్తు ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడులతో కలసి అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26న స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే వేడుకల్లో జెండా వందన కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను, వేదికను అందంగా అలంకరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర సమర యోధుల కుటుంబ సభ్యులు, ఇతర అతిథులను వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరైన వారికి తాగునీటిని సరఫరా, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని కడప మునిసిపల్ కమీషనర్ ను ఆదేశించారు. ఆహ్వాన పత్రికలు, ప్రోటోకాల్ అంశాలపై జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి సంబంధించి జిల్లాలో సాధించిన ప్రగతిని చాటిచెప్పేలా శకటాలు, ఎగ్జిబిషన్ స్టాళ్ళను ఏర్పాటు చేయాలని డిఆర్డీఏ, డ్వామా, హార్టికల్చర్, ఏపీఎంఐపీ, జల వనరుల శాఖ, వ్యవసాయము, ఎస్సీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్, డియంహెచ్ఓ, ఆప్కో, చేనేత, తదితర శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఉదయం పెరేడ్ మైదానంలో, సాంస్కృతిక కార్యాక్రమాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను కన్నుల పండువగా సాగేలా సంసిద్ధం చేయాలని డీఈవోను ఆదేశించారు. నిరంతర విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీడిసిఎల్ ఎస్ఈ రమణ ను ఆదేశించారు. పెరేడ్ మైదానంలో రంగు కాగితాలు, పూల అలంకరణతో శోభాయమానంగా తీర్చిదిద్దాలన్నారు. 108 వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని డిఎంహెచ్‌వో డా.నాగరాజు ను ఆదేశించారు. ఆయా శాఖల్లో విశిష్ట సేవలు అందించిన ఉత్తమ అధికారులు, సిబ్బంది, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేయడానికి సంబంధిత ప్రతిపాదిత జాబితాను నిర్ణీత గడువులోపు అందించాలని ఆదేశించారు. జాతీయ పతాక ఆవిష్కరణ, పోలీసుల మార్చి ఫాస్ట్‌లో ఎన్ సిసి కేడెట్లను భాగస్వామ్యం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా, అత్యంత జాగ్రత్తగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జడ్పి సీఈవో ఓబులమ్మ, కడప, జమ్మలమడుగు, బద్వేలు ఆర్డీఓలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, ఇంచార్జి సీపీవో హజ్రతయ్య, డిఆర్డీఏ, డ్వామా, ఐసీడీఎస్ పీడిలు ఆనంద్ నాయక్, ఆది శేషా రెడ్డి, శ్రీలక్ష్మి, డిఎంఅండ్‌హెచ్ఓ డా. కె.నాగరాజు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, స్టెప్ సీఈవో సాయిగ్రెస్, డిపివో రాజ్యలక్ష్మి, ఆర్అండ్‌బి ఎస్ఈ చంద్రశేఖర్, పంచాయతీ రాజ్ ఎస్ఈ శ్రీనివాసరెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం ప్రసాద్‌రెడ్డి, తదితర అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఎన్టీఆర్ నగర్ గృహ నిర్మాణ లేఔట్ లలో

# ఇండ్ల నిర్మాణ ప్రగతి తో పాటు మోలిక సదుపాయాల కల్పనలను వేగవంతం చేయాలీ

**రాయచోటి జనవరి 16 ప్రభాతవార్త**

రాయచోటి రూరల్ దిగువ అబ్బవరం మరియు ఏపీ మోడల్ స్కూల్ ఎదురుగా ఎన్టీఆర్ నగర్ గృహ నిర్మాణ లేఔట్ లలో ప్రగతిలో ఉన్న గృహ నిర్మాణాలు మరియు మోలిక వసతుల ఏర్పాట్లపై జరుగుతున్న పనులను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కాలనీలలో మంజూరైన గృహాలు ఎన్ని, పూర్తయినవి ఎన్ని, ఆర్సి, ఆర్ఎల్ లో ఉన్నవి ఎన్ని, వివిధ దశల్లో ఉన్న గృహాల సంఖ్య ఎంత అని కలెక్టర్ ప్రశ్నించగా దిగువ అబ్బవరం ఎన్టీఆర్ నగర్ లో మొత్తం మంజూరైన గృహాలు 93 పూర్తయిన గృహాలు 43, ఆర్సీ 3, ఆర్ఎల్ 9, అలాగే ఏపీ మోడల్ స్కూల్ ఎదురుగా ఉన్న లేఅవుట్ నందు 568 ఇండ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు 185 గృహాలు పూర్తి కావడం జరిగిందని, ఆర్సీ 33, ఆర్ఎల్ 98, బి ఎల్ బి బి ఎల్ లో మిగిలిన గృహాలు ఉన్నట్లు జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి శివయ్య కలెక్టరుకు వివరించారు. ఆర్సి, ఆర్ ఎల్ లో ఉన్న గృహాలన్నీ ఈ నెలాఖరులోగా నిర్మాణాలు పూర్తి చేసుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని గృహ నిర్మాణ శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా దిగువ అబ్బవరం ఎన్టీఆర్ నగర్లో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ ప్రగతిని కలెక్టర్ పరిశీలించారు. మెయిన్ రోడ్డు నుంచి కాలనీలోకి ప్రధాన అప్రోచ్ రోడ్డు 310 మీటర్లు ఉందని, సదరు కాలనీ మరియు ఎదురుగా ఉన్న లేఔట్ నందు మొత్తం మీటర్ల మేర సిసి రోడ్లు నిర్మిస్తున్నట్లు పంచాయతీరాజ్ ఎస్ఈ దయాకర్ రెడ్డి వివరించారు. సదరు లేఅవుట్లలో కొంత మేర ఇప్పటికే సీసీ రోడ్ల నిర్మాణం కూడా పూర్తిచేసే క్యూరింగ్ చేయడం జరుగుతోందని వివరించారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులను నత్తనడకన కాకుండా యుద్ధ ప్రాతిపదికన వేగవంతంగా పూర్తి చేయాలని, ఇందుకు మిషన్లు, లేబర్ ను పెంచాలని ఈ నెలాఖరులోగా క్యూరింగ్ తో సహా సిసి రోడ్లను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే సదర్ లేఅవుట్ల నందు నీటి వసతి మరియు విద్యుత్ సౌకర్యం అంశాలను కూడా కలెక్టర్ పరిశీలించారు. నీటి ఇబ్బందులు లేకుండా అవసరమైతే ప్రస్తుతం ఉన్న బోర్లను రీఛార్జ్ చేయించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్ నగర్ ప్రవేశ మార్గం వద్ద "పిఎంఏవైఎన్టీఆర్ నగర్" ఆర్చ్ నిర్మాణం వెంటనే చేపట్టాలని పంచాయతీరాజ్ శాఖను ఆదేశించారు. ఆర్చ్ నిర్మాణానికి విద్యుత్ లైన్లు అడ్డు వస్తాయని అక్కడివారు తెలుపగా రేపటిలోగా విద్యుత్ లైన్లను పక్కకు మార్చాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. లే అవుట్ లలో పిచ్చి మొక్కలను తొలగించాలని కూడా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం వివిధ అంశాలలో అధికారులతో చర్చించి తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శివయ్య, పంచాయితీ రాజ్ ఎస్ఈ దయాకర్ రెడ్డి, ఆర్ అండ్ బి డిఈ సహదేవ రెడ్డి, డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, మండల స్పెషల్ ఆఫీసర్ గుణశేఖర్ పిళ్ళై, హౌసింగ్ డిఈ సుబ్బరామయ్య, ఏఈ రామ్మోహన్ రెడ్డి, తాసిల్దార్ పుల్లారెడ్డి, ఎంపీడీవో వెంకటేష్, హౌసింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయం చిత్రాన్ని విడుదలచేసిన జిల్లా ఇన్చార్జ్ మంత్రి సవితమ్మ

### స్వయంగా వీక్షించి నటులను అభినందించిన మంత్రి



**పులివెందుల, జనవరి 16, ప్రభాతవార్త :**

వ్యవసాయం లఘు చిత్రాన్ని కడప జిల్లా ఇన్చార్జి మంత్రి సవితమ్మ విడుదల చేశారు. అలాగే స్వయంగా వీక్షించి నటీ నటులను నిర్మాతను అభినందించారు. తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరు వెంకటరామిరెడ్డి, తెదేపా నాయకులు సారెడ్డి గంగాధర్ రెడ్డిలు కోరిక మేరకు చిత్రాన్ని బుధవారం పెనుగొండలో మంత్రి సవితమ్మ విడుదల చేశారు. తెదేపా నాయకులు సారెడ్డి గంగాధర్ రెడ్డి కుమారుడు నటింప చేసి వ్యవసాయం లఘు చిత్రాన్ని నిర్మించారు. అలాగే తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్క్రీన్‌లో చిత్రాన్ని తిలకించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచి సందేశాన్ని అందించే చిత్రాన్ని నిర్మించారని, చదువు వ్యవసాయం అనే రెండు అంశాల పై యువతకి అర్థం అయ్యేలా చిత్రాన్ని తెర ఎక్కించారు అని, ఇలాంటి మంచి చిత్రాలు మున్ముందు మరిన్ని తీసి ప్రజల మన్ననలు పొందాలని ఆమె నిర్మాత గంగాదర రెడ్డిని అభినందిస్తూ సూచించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మాజీ పట్టణ అధ్యక్షులు మద్దూరు వెంకటరామిరెడ్డి, నటులు హరి, చంద్ర ,టీడీపీ నాయకులు, చిత్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చంద్ర బాబు పాలనలో పందెం రాయుళ్ల పండుగగా మారిన సంక్రాంతి పండుగ

**వేంపల్లి, జనవరి 16, ప్రభాతవార్త :**



రైతుల, పల్లెల, అల్లుళ్ళ, మహిళల పండుగగా సంతోషంగా జరుపుకోవాల్సిన సంక్రాంతి పండుగ చంద్రబాబు పాలనలో జూదగాళ్ళ, త్రాగుబోతుల, పందెంరాయుళ్ళ పండుగగా తయారుకావడం దురదృష్టకరమని ఏపీసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. గురువారం వేంపల్లిలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. గతంలో కొన్ని కొన్ని జిల్లాలలో అక్కడక్కడా కోడిపందేల బరులు ఏర్పాటు చేసేవారని కానీ ఈ సారి అన్ని జిల్లాలలో దాదాపు అన్ని మండలాల్లో బరులు ఏర్పాటు చేశారన్నారు. బరుల వద్ద మద్యం ఏరులై పారింది. బార్లు, బెల్టుషాపులు వెలిశాయని, మూడుముక్కలాట, మంగతాయి, జూదం విచ్చలవిడిగా జరిగాయన్నారు.

## కోటవీధి యూత్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు



**బద్వేలు, జనవరి 16 , ప్రభాతవార్త :**

సంక్రాంతి సంబరాలలో భాగంగా గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ మరియు వాలీబాల్ పోటీలు గురువారంతో ముగిసాయి. కోటవీధిలో హోరాహోరీగా జరిగిన ఈ పోటీలలో క్రికెట్ విభాగానికి సంబంధించి మధు క్రికెట్ టీం విన్నర్‌గా నిలిచింది. కాగా వీరికి అదేవీధికి చెందిన తుడిమెళ్ల వెంకట బ్రహ్మం మొదటి బహుమతి రూ.3,016/-లు అందజేశారు. అలాగే రన్నర్ టీమ్‌గా తుడిమెళ్ల వెంకట బ్రహ్మం టీం నిలిచింది. వీరికి సింగసాని సందీప్ బహుమతిని అందించారు. అంతేగాక వాలీబాల్ పోటీలకు సంబంధించి రాసినేటి సాయి టీం ముందంజలో ఉండగా వీరికి అతికారి దీపక్ మెమెంటోను అందించారు. అలాగే రన్నర్‌గా నిలిచిన సింగసాని సందీప్ టీముకు నందిని హాస్పిటల్ సంపత్ మెమెంటోను అందించారు. ఈ పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ తమ పూర్తి సహకారం అందించి గెలుపు ఓటములను సమానంగా స్వీకరించారు. ఈ ఆటల పోటీలకు సహకారం అందించిన వారిలో మోడెం సాయి, శింగసాని శివ, శింగసాని గురు, తుడిమెళ్ల మహేష్,కొర్రపాటి సురేంద్ర, అల్లం కుమార్, గంపల శివ ప్రసాద్, తుడిమెళ్ల సురేష్, ఎల్ఐసీ సుబ్బారావు, మోడెం సురేష్ తదితరులు ఉన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి



**సంబేపల్లి జనవరి 16 ప్రభాతవార్త**

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ప్రతి ఒక్కరూ శారీర దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని సంబేపల్లి ఎస్సై భక్తవత్సలం అన్నారు గురువారం సంబేపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల తెలుగుదేశం నాయకుడుమాజీ సర్పంచ్ నాగేశ్వర్ నాయుడు టోర్నమెంట్ దాత యువ నాయకుడు మట్లి వేణుగోపాల్ నాయుడు యువరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాముడన్న క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న జట్లకు ఎస్సై భక్తవత్సలం ఎన్నారై శశిభూషణ రాజు చేతుల మీదుగా బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని అన్నారు ఓడినవారు నిరుత్సాహంగా చందకుండా రాబోయే ఆటలలో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు బాల 11 దేవపట్ల టీం 234 పరుగులు చేయగా రన్నర్ అప్ సంబేపల్లి టీం 73పరుగుల తేడా తో ఓటమి పాలయ్యారు బాలా 11 దేవపట్ల టీంకు 13 వేల రూపాయలును సంబేపల్లి రన్నర్ స్ కు బహుమతిగా 7000 రూపాయలును అందజేశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ చౌడయ్య కు రూ,1016 మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సీరియస్ గౌరీ గణేష్ కు. రూ 1016 అందజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు రామరాజు పోలు శ్రీరాములు నాయుడు, గణేష్ నాయుడు రఘురాం నాయుడు మల్లికార్జున వెంకీ వెంకటాద్రి ప్రతాప్ సెక్ సానవుల్ల హేమంత్ నాగరాజు పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ నాయకులు టింబర్‌డిపో జయరామయ్య మృతి

**బద్వేలు, జనవరి 16 , ప్రభాతవార్త :**



పట్టణంలోని ఆంజనేయనగర్‌కు చెందిన టీడీపీ సీనియర్ నాయకులు టింబర్‌డిపో జయరామయ్య (75) మృతి చెందారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందారు. ఎన్నో సంవత్సరాలుగా బద్వేలులో టింబర్‌డిపో పెట్టి, టీడీపీ పార్టీలో పనిచేస్తూ ప్రజామన్ననలు పొందిన నాయకుడిగా జయరామయ్య గుర్తింపు పొందారు. మాజీ మంత్రి బిజివేముల వీరారెడ్డికి సన్నిహితుడిగా ఉంటూ మాజీ ఎమ్మెల్యే విజయమ్మకు ముఖ్య అనుచరుడిగా గుర్తింపు పొందారు. నేటి రాజకీయాలలోకూడా జయరామయ్య, ప్రత్యేక పాత్ర పోషించారు. అయితే కొద్ది రోజుల క్రితం ఆరోగ్యం సరిగా లేకపోవడంతో ఆసుపత్రిలో చేరారు. చికిత్స పొందుతూ అంతా బాగుందనుకున్న సమయంలో మృతిచెందారు. అటు పార్టీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేయగా కుటుంబ సభ్యులు తీవ్ర రోధనకు గురయ్యారు.











## ఆకట్టుకునే ప్యాంట్ ఫ్యాషన్



నెక్ ఏది పెట్టించుకోవాలి? వెనక మెడకి డోరీ బాగుంటుందా.. పాట్‌నెక్‌తో సరిపెడదామా? చేతులకేమో బెల్ స్లీవ్స్.. ఒక టాప్ కుట్టించడానికి ఎంత ఆలోచిస్తాం! ప్యాంట్ విషయానికి వచ్చేసరికి నిర్ణయం మాత్రం టైలర్‌కే వదిలేస్తా. వాళ్లు ఏది బాగుందనుకుంటే మనమై దానికే ఓటేస్తాం. సరిగా ఫిట్ అవదు, కుట్టించడం దండగ అనిపిస్తే లెగ్గింగ్‌ని జోడించేస్తాం. కానీ ప్యాంట్‌నీ ఓసారి పట్టించుకొని చూడండి. దుస్తులతోపాటు మీ అందం ఎంతగా పెరుగుతుందో మీకే అర్థమవుతుంది! అందుకు ఉదాహరణలే ఇవన్నీ. లేస్ ప్యాటర్న్, లిలాక్ నెట్, ఎంబ్రాయిడరీ, స్కాలోప్డ్, కశ్మీరీ క్రాస్డ్ స్టిచ్, లేయర్డ్ స్టిచ్. ప్రయత్నించాలే కానీ ఆకట్టుకునే సొగసులెన్నో! చేయాల్సిందల్లా కుర్తీ భారీతనాన్ని కొద్దిగా ప్యాంటుకీ అద్దడమే. సీక్వెన్స్, ముత్యాలు, రూబీలు, చమ్కీ అందాలను అక్కడక్కడా అద్దినా లుక్ ఇట్టే మారిపోతుంది. సాదా టాప్‌నీ స్టైలిష్‌గా మార్చేస్తుంది. కాబట్టి, పాత తరహా బాటమ్‌వేర్‌కి టాటా చెప్పేసి..





ఈ ఆధునిక అందాలకు హలో చెప్పండి! ఈ ప్యాంట్ ఫ్యాషన్ ప్రయాణాన్ని ప్రారంభించడానికి మీరూ సిద్ధమేనా మరి?







## నల్ల కారం



**కావలసినవి :** ధనియాలు: కప్పు, మినప్పప్పు:3 టేబుల్ స్పూన్లు, సెనగపప్పు:3 టేబుల్ స్పూన్లు, ఎండుమిర్చి: 20, కరివేపాకు: 2 రెబ్బలు, చింతపండు: నిమ్మకాయంత, వెల్లుల్లి రెబ్బలు: ఆరు, నూనె:2 టీస్పూన్లు, ఉప్పు : రుచికి సరిపడా .

**తయారు చేసే విధానం :** 1.బాణలిలో నూనె వేసి కాగాక ధనియాలు వేసి వేయించి తీసి చల్లారనివ్వాలి. 2. బాణలిలో సెనగపప్పు, మినపప్పు వేసి వేగనివ్వాలి. తరవాత ఎండుమిర్చి, కరివేపాకు వేసి వేయించి తీయాలి. తరవాత చింతపండు, వెల్లుల్లి కూడా వేసి ఓ నిమిషం వేయించి తీయాలి. చల్లారిన తరవాత ఇప్పుడు అన్నీ కలిపి మిక్సీలో వేసి పొడి చేసి తీయాలి.

## పుదీనా కారం పొడి ..



**కావసినవి:** పుదీనా : రెండు కట్టలు (పెద్దవి), నూనె: టీస్పూను, మినపప్పు:3 టేబుల్ స్పూన్లు, సెనగపప్పు:పావుకప్పు, ఎండుమిర్చి: నాలుగు, ఇంగువ: చిటికెడు, చింతపండు: కొద్దిగా, మిరియాలు: అరటీస్పూను, జీలకర్ర: టీస్పూను, ఉప్పు: రుచికి సరిపడా.

**తయారు చేసే విధానం :** 1. బాణలిలో నూనె వేసి కాగాక మినపప్పు, సెనగపప్పు, ఎండుమిర్చి ఇంగువ, చింతపండు వేసి వేయించాలి. తరవాత జీలకర్ర కూడా వేఇస వేగనివ్వాలి. ఇప్పుడు చల్లారిన తరవాత అన్నీ కలిపి మిక్సీలో వేసి పొడి చేయాలి.

## కాలదర్పదమనాయ నమః

**అత్యంత అపూర్వమైన,** అద్భుతమైన, అసంభావ్యంగా కనిపించే కొన్ని విఘమాలరె మహనీయులు చేసిచూపుతారు. అలా చేసి చూపటం తమ మహత్తును ఆకాశమంత ఎత్తుకు ఎదిగించాలని కాదు. మహనీయులందరూ భగవానుని ప్రతినిధులవలె ప్రవర్తిస్తుంటారు. ఈ రోజు ఎండ మల మల మార్చివేస్తున్నది పూరీలో. యుక్తేశ్వర్‌గారు ఒక ఊరేగింపు జరపాలని నిశ్చయించుకున్నారు. పథకం కూడా తయారు చేశారు. శిష్యులను, సందర్శకులను పూరీ సముద్రం ఒడ్డు వెంట నిర్ణీత ప్రదేశానికి నడిపించాలి. దీనిని ఆయన శిష్యుడైన యోగానంద వింటున్నాడు. ఇందులో ఒక విషయం ఏమిటంటే చెప్పులు లేకుండా అంత దూరము నడవాలి. యోగానందుడు 'గురూజీ, కాళ్లకు చెప్పులు లేకుండా నిప్పులా కాలుతున్న ఈ ఇసుకలో ఎలా నడిపించమంటారు? అని చనువుగా అడిగాడు. యోగానంద అంటే యుక్తేశ్వరులకు అభిమాన శిష్యుడు. మీరంతా సుఖంగా నడుస్తారు అన్నారు గురువుగారు. ఇక అందరూ బయలుదేరారు, నిప్పులు చెరిగే ఎండలో, మండిపోతున్న ఇసుకలో. అలా అందరూ ఆశ్రమం నుండి బయటకు వచ్చారో లేదో, ఆకాశమంతా మేఘములతో నిండిపోతూ వచ్చింది. నగర వీధుల్ని చల్లబరుస్తూ సన్నని వానజల్లు కురిసింది. సేద తీర్చినట్లు అతి సన్నని జల్లులు పడుతున్నాయి. ఊరేగింపు ముగిసింది. అందరూ ఆశ్రమానికి వచ్చారు. అదే క్షణం నుండి తీవ్రమైన ఎండ మబ్బులు ఎక్కడికి పోయాయో?



**ఇక షిరిడీలో..** ఒక వేసవి కాలంలో ఒక మధ్యాహ్నం పూట జరిగిన సంఘటన. అది ద్వారకామాయి. సాయి బాబాతోపాటు మరి కొందరు భక్తులు ఉన్నారు. ఎండ మండిపోతోంది. ధుని నుండి వేడి గాలి వీస్తోంది. బయట ఎండకు, లోపల ధుని సెగకు తట్టుకోక కొందరు ఇళ్లకు వెళ్లిపోయారు. ఇంకా కొందరు మాత్రమే ఉన్నారక్కడ. వారితో సాయి 'మీరు వెళ్లి ధుని దగ్గర కూర్చోండి అన్నారు. ధునికి దూరంగా కూడా కూర్చోలేక కొందరు వెళ్లిపోతే మిగిలిన వారితో సాయి అలా పలకటం ఆశ్చర్య మనిపించింది. సాయి మాటను శిరసావహించి ధుని దగ్గర కూర్చున్నారు. మసీదులోని వాతావరణము. చల్లని వాయువులు వీచసాగాయి వారికి. తనకేమీ పట్టనట్టు, కేవలం సాక్షీభూతుడనన్నట్లు కూర్చున్నారు. అందరూ అప్పుడు ఆ కాలదర్పదమనునికి నమస్కరించారు.



## కుర్తీపై పూలల అందం



సీజన్‌ని బట్టి సౌకర్యవంతమైన దుస్తుల్ని ఎంచుకుంటాం. వాటికి అనుగుణంగానే ట్రెండ్‌లూ పుట్టుకొచ్చేస్తాయి. మొన్నటివరకూ జర్దోసీ మెరుపులు జిగేల్ మంటే, ఆపై సీక్విన్‌లు సందడి చేశాయి. ఇప్పుడు ఫ్లోరల్ ప్రింట్ల వంతు వచ్చేసింది. అలాగని పూల డిజైన్ కొత్తది కాకపోయినా బ్లూమింగ్ ప్రింట్స్ అంటూ వచ్చిన ఈ ఫ్లోరల్ డ్రెస్‌లు మాత్రం యువతరం మనసు దోచేస్తున్నాయి. కుర్తీలు, కో ఆర్డ్‌సెట్స్.. ఇలా అమ్మాయిలు ధరించే ప్రతి డ్రెస్‌పైనా కనిపిస్తున్నాయి. అలాగని, దుస్తులపై అక్కడకనచిన్నచిన్నగా ఈ పూలు కనిపిస్తాయనుకుంటే పొరపాటే. ఆర్టిస్టల ఆబ్‌స్ట్రాక్ట్ ఫ్లోరల్ పెయింట్‌ని తలపిస్తూ పెద్ద పెద్ద పూలతో కనికట్టు చేస్తున్నాయని.. పూలంటే అమితంగా ఇష్టపడే అమ్మాయిలను కట్టిపారేస్తున్నాయి. మీకూ నచ్చాయి కదూ!







## వార్త క్యాలెండర్ ను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్

**బద్వేల్ అర్బన్, జనవరి 16 , ప్రభాత వార్త**



ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ పత్రికా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సాధించిన వార్త జాతీయ దినపత్రిక 2025 నూతన క్యాలెండర్ ను గురువారం మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు గానుగపెంట శ్రీ రమేష్ బాబు, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే,వీ సుబ్బారావు తోపాటు పలువురు నాయకులు తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దినపత్రిక యొక్క సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ శ్రీ పబ్బతి చంద్రశేఖర్,28,వార్డు పంగా చెన్న కృష్ణారెడ్డి క్లాస్ 1 కాంట్రాక్టు తమ్మిశెట్టి వెంకటసుబ్బయ్య, తోట నాగేశ్వరరావు, క్లాస్ 1 కాంట్రాక్టర్ వివేక్ రెడ్డి, పబతి సత్యనారాయణ, చెంచయ్య, పవన్ కల్యాణ్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

# పాడి రైతుల అభివృద్ధి లక్ష్యంగా గోకులం షెడ్లు

పెద్దమండెం జనవరి 16 ప్రభాతవార్త

పాడి రైతుల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా గోకులం షెడ్లను నిర్మిస్తున్నట్లు ఏపీ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్ మై ఫోర్స్ మహేష్ అన్నారు. గురువారం మండలంలోని గోకులం షెడ్డున ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తంబళ్లపల్లె నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ పోతుల సాయినాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో రైతులు చాలా నష్టపోయారని ఐదేళ్ల పాలనలో కేవలం 250 షెడ్లను మాత్రమే నిర్మించారన్నారు. అదే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలల కాలంలో వేల షెడ్లలో రాష్ట్రవ్యాప్తంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖలో ఎన్నో మార్పులు తెచ్చి పంచాయతీలను రైతులను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ఈ గోకులం చెర్లను నిర్మిస్తున్నట్లు వారు తెలిపారు. ఇక్కడ నిర్మించిన గోకులం షెడ్డు చాలా బాగుందని జనసేన లోగోను జతపరిచి ముస్తాబుగా షెడ్యూల్ నిర్మించారని కొనియాడారు. రానున్న కాలంలో రాష్ట్రం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేరుస్తుందన్నారు. ఇందులో ఎలాంటి సందేహం వద్దని ప్రజలకు రైతులకు సూచించారు. పాడి రైతు



లు అభివృద్ధి చెందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో పంచాయతీలు రోడ్లు ఇప్పటికే చాలా వరకు అభివృద్ధి చెందాయన్నారు. పంచాయతీలకు నిధులు మంజూరు చేశారని వాటి ద్వారా గ్రామాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సయ్యద్ అహ్మద్ ఎంపీడీవో శ్రీధర్‌రావు ఆర్ఐ రమేష్ ఎస్సై పివి రమణ జనసేన టిడిపి బిజెపి నాయకులు అష్రాఫ్ నాగూర్ వలి ధనుంజయులు హర్ష చరణ్ ఆర్కే ప్రకాష్‌రెడ్డి పెద్ద రెడ్డప్ప శంకర తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సత్యకుమార్‌ను కలిసిని జబ్బల శ్రీనివాసులు

మదనపల్లె, జనవరి 16 ప్రభాతవార్త :



రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి సత్య కుమార్ యాదవ్‌ను రాష్ట్ర కురబ సంఘం అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు కలిశారు. ఈనెల 23న పట్టణ సమీపంలోని రామ్‌తులసీ కళ్యాణ మండపంలో జరగబోవు శ్రీ భక్త కనకదాస్ జయంతి ఉత్సవాలకు రావాల్సిందిగా ఆయనను ఆహ్వానించారు. ఆయన వెంట ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి చిరుతల విఠల్‌గౌడ్, లింగమూర్తి, కాటమయ్య, రమేష్, సోమశేఖర్, విశ్వనాథ్, గుడే రామాంజనేయులు, గుడే శ్రీనివాసులు, అనంతరం స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషాను కలిసి కనకదాస్ జయంతి ఉత్సవాలకు విచ్చేయాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శాలువ కప్పి సత్కరించారు.

## క్రీడల్లో ప్రతిభ కనపరస్తే జాతీయ స్థాయిలో రాణించవచ్చు

మదనపల్లె, జనవరి 16 ప్రభాతవార్త :



క్రీడల్లో ప్రతి చూపితే జాతీయ స్థాయిలో రాణించవచ్చునని చిప్పిలి సర్పంచ్ పసుపులేటి చలపతి అన్నారు. మూడు రోజులుగా చిప్పిలిలో వాలీబాల్ టోర్నమెంటు నిర్వహించారు. ఈ టోర్నమెంటుకు తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సహకారంతో మున్నందు భారీస్థాయిలో క్రీడాపోటీలు నిర్వహిస్తామన్నారు. షాప్ చైర్మెన్ రవినాయుడు దృష్టికి కూడా తెసుకెళ్ళనున్నట్లు పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. ప్రతిఒక్కరూ క్రీడాస్ఫూర్తితో ఆడి భవిష్యత్తులో జాతీయస్థాయికి చేరుకోవాలన్నారు. గెలుపొందిన హనుమాన్‌జట్టుకు మెమోంటోతో పాటు రూ.25వేలు నగదు, రన్నర్స్‌కు రూ.15వేలు, ద్వితీయ బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో యలగిరి దొరస్వామినాయుడు, మోడెం శివకుమార్, పసుపులేటి శశికుమార్, మహమ్మద్‌రఫి, చిరు, నిర్వాహకులు శ్రీనాథ్‌రెడ్డి, బయ్యారెడ్డి, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య సర్వీస్ కేంద్రంలో ముగ్గుల పోటీలు



మదనపల్లె, జనవరి 16 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని దేవతానగర్‌లో ఉన్న చైతన్య సర్వీస్ సొసైటి నందు గ్రామజ్యోతి సొసైటి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంక్రాంతి పండగను పురస్కరించుకొని నెహ్రూయువకేంద్ర జిల్లా కోఆర్డినేటర్ మణికంఠ ఆదేశాల మేరకు జాతీయ యువజన ఉత్సవా వారోత్సవాల్లో భాగంగా ముగ్గులు పోటీలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్నవారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామజ్యోతి సొసైటి అధ్యక్షురాలు సుబధ్ర, చైతన్య సర్వీస్ సొసైటి జనరల్ సెక్రటరీ కవితా రాణి, కోశాధికారి గిరిజామాల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణాలయ యాదవ సేవా సంఘం క్యాలెండర్ ఆవిష్కరన



ప్రొద్దుటూరు, జనవరి 16, ప్రభాతవార్త

శ్రీకృష్ణాలయ యాదవ సేవా సంఘం నూతన క్యాలెండర్‌ను ఆలయ కమిటీ చైర్మన్ చల్లా రాజగోపాల్ యాదవ్ మరియు ఆలయ కమిటీ సభ్యుల చేతుల మీదుగా గురువారం ఆలయ ప్రాంగణంలోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చల్లా రాజగోపాల్ యాదవ్ మాట్లాడుతూ కృష్ణ భగవానుని ఆశీస్సులు ప్రొద్దుటూరు పట్టణ ప్రజలందరి పైన వుండాలని, ఆయన కరుణా కృపా కటాక్షాలతో ప్రజలందరికీ 2025 నూతన ఉత్తేజం, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాలయం కమిటీ కార్యదర్శి గండి ఆంజనేయులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితురాలికి రెడ్లసంఘంచే ఆర్థికసాయం

మదనపల్లె, జనవరి 16 ప్రభాతవార్త :



కిడ్నీ వ్యాధితో భాదపడుతున్న ఓబుల్‌రెడ్డి కుమార్తె కీర్తికి రెడ్లసంఘంచే గురువారం రూ.70,350లు ఆర్థికసాయాన్ని అందజేశారు. రెడ్లసంఘం ఉదారస్వాభావం పట్ల పలువురు అభినందించారు. ముఖ్యంగా మల్లయ్యకొండ మాజీ చైర్మెన్ కొనుగొండ మద్దిరెడ్డి రూ.25వేలు, నాగభూషణంరెడ్డి రూ.5,116, రిటైర్డు ఇంజనీర్ ఎస్.రాజగోపాల్‌రెడ్డి రూ.5వేలు, అంకిశెట్టిపల్లె రెడ్డిశేఖర్‌రెడ్డి రూ.5వేలు, ఇతరులు ఆర్థికసాయాన్ని అందజేశారు. ఆర్థికసాయం పంపిణీ కార్యక్రమంలో చంద్రశేఖర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, మంజునాథ్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఇరు వర్గాలపై కేసు నమోదు

వీరబల్లి, జనవరి 16, ప్రభాతవార్త:

మండలంలోని సానెపాయ పంచాయతీ, ధూళ్ళ హరిజనవాడలో గురువారం ఇరు వర్గాలపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. వివరాల్లోకెళితే దూళ్ళ హరిజనవాడకు చెందిన అన్నదమ్ములైన పలక మనోహర్, పలక ఆంజనేయులు ఇరువురు తమ పొట్టేలు పోయిందని గ్రామంలో తిడుతూ ఉండగా, అదే గ్రామానికి చెందిన దూళ్ల రమేష్, దూల్ల రామానుజులు, ఈశ్వరయ్య లు మనోహర్ ఆంజనేయులుపై దాడికి పాల్పడ్డ సంఘటనలో ఇరు వర్గాల వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇరు వర్గాలపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై మోహన్ నాయక్ తెలిపారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

కురబలకోట, జనవరి 16 ప్రభాతవార్త :

కురబలకోట మండల సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం ఉదయం 10 గంటలకు ఎంపిపి అధ్యక్షతన నిర్వహిస్తామని ఎంపిడిఓ గంగయ్య తెలిపారు. ఈ సమావేశానికి ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, జడ్పిటిసి, వివిధశాఖల అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

## రోడ్డు భద్రతా మాసోత్సవాలు ప్రారంభం

జమ్మలమడుగు, జనవరి 16, ప్రభాతవార్త:

జమ్మలమడుగు డిపో నందు గురువారం రోడ్డు భద్రతా మారోత్సవాలను డిపో మేనేజర్ పి.వి.ప్రవీణ్ అధ్యక్షతన ప్రపారంభించారు. ఈ మాసోత్సవాలు ఈ నెల 16 నుంచి ఫిబ్రవరి 15 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జమ్మలమడుగు అర్బన్ పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.లింగప్ప ముఖ్య అతిథిగా హాజరై డ్రైవర్ సోదరులకు ముఖ్యమైన సూచనలు, సలహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ మేనేజర్ పెద్దిరాజు, ఏఎంఎఫ్ కంబగిరి స్వామి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## విశ్వంలో అవుట్‌కమ్‌బేస్డ్ ఎడ్యుకేషన్‌పై అవగాహన

కురబలకోట, జనవరి 16 ప్రభాతవార్త :



అంగళ్ళుకు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం అవుట్‌కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిధి డాక్టర్ ఆర్.మునివెంకటరెడ్డి మాట్లాడుతూ అవుట్‌కమ్ బేస్‌డు ఎడ్యుకేషన్ బోధనా పద్దతులు సిఓపిఓ, సిఈఓ, పీఈఓ టెక్నిక్స్, ప్రశ్నాపత్రాల తయారీ వాటి ప్రాముఖ్యత గురించి అధ్యాపకులు తెలుసుకోవాలన్నారు. తరగతి గదుల్లో విద్యార్థుల పరిజ్ఞానాన్ని మెరుగుపరచడానికి అవుట్‌కమ్‌బేస్డ్ ఎడ్యుకేషన్ ఉపయోగపడుతుందని వివరించారు. ఈ సదస్సులో కళాశాల ఛైర్మెన్ ఎన్.ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణారెడ్డి, డీన్ హెచ్ఓడిలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న అతికారి కృష్ణ

సిద్దవటం, జనవరి 16, ప్రభాతవార్త:



మండలంలోని దిగువపేట, గాంధీవీధిలో సంక్రాంతి వేడుకల్లో భాగంగా ఉమ్మడి కడప జిల్లా, జనసేన నాయకులు అతికారి కృష్ణ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఫైనల్ క్రికెట్ మ్యాచ్‌లో గెలుపొందిన గ్రీన్ ఆర్మీ మొదటి టీం విజేతలకు రూ.12వేలు నగదు, రన్నర్ జట్టు అంగ్రి చీతాస్‌కు రూ.8వేలు నగదు ప్రోత్సాహ బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మమ్మ మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించి వారి నైపుణ్యతను పెంచేందుకు సంక్రాంతి వేడుకల్లో భాగంగా ఫైనల్ మ్యాచ్‌లో గెలుపొందిన క్రికెట్ క్రీడాకారులకు జనసేన పార్టీ నాయకులు కృష్ణ ఆధ్వర్యంలో ప్రోత్సాహం అందించామన్నారు. సర్పంచ్ ప్రతినిధి బి.ఓబులయ్య మాట్లాడుతూ గత 3 రోజులుగా జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో గెలుపొందిన విజేతలకు ప్రోత్సాహం అందించడం వారిలో నైపుణ్యత పెంచేందుకు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తి పై కేసు నమోదు

వీరబల్లి, జనవరి 16, ప్రభాతవార్త:

వెహికల్ చెకింగ్‌లలో భాగంగా మండలంలోని ఒదివీడు దగ్గర ఎస్సై మోహన్ నాయక్ తన సిబ్బందితో కలిసి గురువారం వాహనాలు తనిఖీ చేస్తూ ఉండగా షేక్ పీరా అనే వ్యక్తి మద్యం సేవించి ద్విచక్ర వాహనంలో పట్టుపడడం జరిగిందనీ పోలీసులు తెలిపారు. ఇతనిపై కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనచోదకులు మద్యం సేవించి వాహనాన్ని నడపరాదన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. అంతేకాకుండా వాహనాలకు సంబంధించిన రికార్డులను డ్రైవింగ్ లైసెన్స్ లను కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ముగిసిన క్రికెట్ పోటీలు

అట్లూరు జనవరి 16 ప్రభాతవార్త :



సంక్రాంతి సందర్భంగా అట్లూరు క్రాస్ రోడ్ శ్రీ అవధూత అబ్బిరెడ్డి స్వామి దేవాలయం వెనుక భాగాన ఆవరణంలో ఫ్రెండ్స్ లెవెల్ టీం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ గురువారంతో ముగిసింది. ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో మొదటి బహుమతి ఫ్రెండ్స్ లెవెల్ టీం రూ.30 వేలరూపాయలు, రెండవ స్థానంలో రన్నర్స్ అట్లూరు టీం రూ.20 వేల రూపాయలు గెలుపొందారు. పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు అట్లూరు తాసిల్దార్ సుబ్బలక్ష్మమ్మ, తెలుగు యువత అధ్యక్షులు జై కృష్ణారెడ్డి, టిడిపి యువ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి బహుమతులను అందజేశారు. క్రికెట్ పోటీల్లో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్, ఇలా ప్రతి ఒక్క క్రీడాకారున్ని అభినందించి తగిన బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తాసిల్దార్ సుబ్బలక్ష్మమ్మ, ఆర్ఐ వెంకటరమణలను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ నాని, తెలుగుదేశం పార్టీ నాయకులు డీలర్ గంగిరెడ్డి, బోవిల్ల. నర్సారెడ్డి, బోవిల్ల. రామచంద్రరెడ్డి, చౌటపల్లి. తిరుపాల్ భారీ ఎత్తున క్రీడా అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ సర్కిల్ లో చెట్లను తొలగించాలి

కడప కార్పొరేషన్ జనవరి 16 ప్రభాతవార్త:



కడప నగరంలోని ఎన్టిఆర్ సర్కిల్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం దగ్గర చెట్లు ఏపుగా పెరిగాయని, చెట్లను తొలగించాలని తెదేపా నేత కొండా సుబ్బయ్య కార్పొరేషన్ అధికారులను కోరారు. ఈ మేరకు గురువారం కడప కార్పొరేషన్ మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా టిడిపి నేత కొండా సుబ్బయ్య మాట్లాడుతూ ఈనెల 18 వ తారీఖున విశ్వవిఖ్యాత నటుడు మాజీ సీఎం నందమూరి తారక రామారావు వర్ధంతి ఉన్నదని గుర్తు చేశారు. వర్ధంతి రోజున టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు విశేషంగా పాల్గొంటారని తెలిపారు. ఎన్టీఆర్ విగ్రహం కనపడకుండా అడ్డుగా ఉన్న చెట్లను తొలగించాలని కార్పొరేషన్ అధికారులను కోరారు. అలాగే ఎన్టీఆర్ సర్కిల్‌ను సుందరంగా తీర్చిదిద్దాలని కూడా కోరారు. ఈ కార్యక్రమంలో 2 డివిజన్ నాయకులు రమణ పాల్గొన్నారు.

## కార్యకర్తలకు ప్రమాద బీమా ఆసరా

అట్లూరు జనవరి 16 ప్రభాత వార్త :



టిడిపిలో సభ్యత్వం పొందిన కార్యకర్తలకు ప్రమాద బీమా వర్తింప చేయడానికి నాడు ఎన్టీఆర్ ఒక్క రూపాయి నుంచి ప్రారంభించారని, ప్రస్తుతం వంద రూపాయలకు చేరుకుందని, వంద రూపాయలు చెల్లించి సభ్యత్వం తీసుకున్న వారికి ఐదు లక్షల ప్రమాద బీమా ఇతర ప్రయోజనాలు ఆసరా ఉంటాయని బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకుడు మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ఈసందర్భంగా వార్త తో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డు ఉన్న వ్యక్తి మరణించిన రోజే అంత్యక్రియలకు రూ. 10వేలు అందుతుందన్నారు. దీంతోపాటు కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం పార్టీ సాయం అందిస్తుందన్నారు. ప్రతి రెండేళ్లకు ఓసారి టిడిపి సభ్యత్వం తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

## రాష్ట్ర కార్పెంటర్ క్యాలెండర్ ఆవిష్కరణ



పీలేరు జనవరి 16 ప్రభాతవార్త :

తహసిల్దార్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్లో సిఐ యుగంధర్, మరియు ఎస్సై బాలకృష్ణలు, తహసిల్దార్ ఆఫీస్‌లో తహసిల్దార్ భీమేశ్వరరావు రాష్ట్ర కార్పెంటర్ క్యాలెండర్ ఆవిష్కరణ గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబికా పతి ఆచారి జిల్లా కన్వీనర్‌రెడ్డిబాబు జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణమాచారి జిల్లా కార్యదర్శి మోదిన్ భాష, జిల్లా కార్యదర్శి ఎస్ భాషా, కమిటీ సభ్యులు ఫరూక్ భాషా గౌరవ సలహాదారులు వేణు ఆచారి మండల కోశాధికారి శంకరాచారి కమల్ భాష కమిటీ నెంబర్ శివ భాస్కరాచారి మధు పాల్గొనడం జరిగింది.

## వేరుశెనగ పంటపై అడవిపందుల దాడి



సుండుపల్లి, జనవరి 16, ప్రభాతవార్త:

మాచిరెడ్డిగారి పల్లి గ్రామపంచాయతీ రెడ్డివారిపల్లె నందు దాదాపు 7 ఎకరాలు వేరుశెనగ పంటపై అడవి పందులు దాడి చేసి పంటను పూర్తిగా తినివేయడం జరిగింది. రైతు సకాలంలో వర్షాలు లేక, ఏదోవిధంగా అరోకోరో పంట పండి చేతికి వచ్చే సమయంలో గోటిచుట్ట పై రొకటి పోటు అన్న చందంగా పందులు బాధిస్తున్నాయని రైతులు లబోదిబో మంటున్నాడు. పంట నష్టపోయిన రైతులలో అంచల అశోక్, అంచల శంకర, రమాకాంత్ రెడ్డి అన్నారు. వ్యవసాయ అధికారి బుక్కిరెడ్డి నాయక్ పంటను పరిశీలించి పంట నష్టానికి నష్టపరిహారం ఇవ్వవలసిందిగా ఫారెస్ట్ అధికారులకు నివేదికలు పంపుతామని తెలియజేసారు. వ్యవసాయ అధికారి వెంట రాష్ట్ర తెలుగుదేశం పార్టీ గిరిజన విభాగం ఉపాధ్యక్షుడు ఆనంద్ నాయక్ మరియు రాజంపేట పార్లమెంటు ఎస్టి విభాగ ఉపాధ్యక్షుడు జయరాం నాయక్‌లు అన్నారు.

## కంకర వేశారు.. రోడ్డును మరిచారు

- ఆదమరిస్తే అంతే సంగతులు

సిద్దవటం, జనవరి 16, ప్రభాతవార్త:



కంకర పరిచి రోడ్డును వేయకుండా మరిచిన ఆర్అండ్‌బీ అధికారుల నిర్లక్ష్య ధోరణితో అటు పల్లె ప్రాంత ప్రజలకు వాహనదారులకు ఇబ్బందులు తలెత్తాయి. మండలంలోని జ్యోతి, వెంకటాయపల్లి గ్రామం వరకు రూ. 40లక్షలతో పనులకు కడపకు చెందిన కాంట్రాక్టర్ టెండరు దక్కించుకున్నారు. డిసెంబరు చివరి వారంలో పనులు మొదలు పెట్టారు. రోడ్డు దెబ్బతిన్న ప్రాంతాలలో కంకర పరిచి 13 రోజులు కావస్తున్నా రోడ్డు వేయకుండా ఉండడంతో జ్యోతి, గొల్లపల్లి, పి.కొత్తపల్లి, వెంకటాయపల్లె గ్రామస్తులకు ఇబ్బంది తలెత్తింది. పల్లెప్రాంతాల్లో బస్సు సౌకర్యం లేక ఆటోలలో ఇతర ప్రాంతాలకు వెళ్తూ రహదారి సరిగాలేక ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. ఇప్పటికైనా అధికారులు రహదారి పనులు చేపట్టాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు. రహదారిపై ఆర్అండ్‌బీ ఏఈ గంగిరెడ్డి వివరణ కోరగా జ్యోతి, వెంకటాయపల్లె ఆర్అండ్‌బీ రోడ్డు పనులు కాంట్రాక్టర్ పనులు చేయడానికి ఒప్పందం అయిందని త్వరగా పనులు చేయమని ఆదేశించామని 3 రోజుల్లో పనులు మొదలు పెడతామని మార్చి నెల లోపు మండలంలో దెబ్బతిన్న రహదారి పనులు పూర్తవుతాయని తెలిపారు.

## ఊరంతా....సంక్రాంతి

రామసముద్రం, జనవరి 16 ప్రభాతవార్త :



మండలంలోని పెద్దకురప్పల్లె గ్రామ పంచాయితీలోని పలు గ్రామాల్లో సంక్రాంతి పండగను ఊరంగా ఘనంగా గురువారం నిర్వహించారు. మండల కేంద్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో వేకువజామున మహిళలు ఇంటిముందు గొబ్బెమ్మలు పెట్టి రంగు రంగుల ముగ్గులు వేశారు. ఉపవాస దీక్షలతో ఆలయానికి వెళ్ళి ప్రత్యేక పూజలు చేశారు. పలువురు మహిళలు పాలు పొంగించి పొంగళ్ళు చేసి కొత్త అళ్ళుళ్లకు, బంధువులకు పంచిపెట్టారు. పలురకాల పిండివంటలు చేశారు. ఇంటిముందు డూ డూ బసవన్నలతో సందడిగా నెలకొంది. పిండివంటలు చేసుకొని ఆరగించారు. సాయంత్రం పురవీధులు గుండా పశువులను సాయంత్రం కాటమరాజు గుడికి తీసికెళ్లి అక్కడ చిట్లాకుప్పలు వేసి రగులుతున్న అగ్గిచుట్టూ ఆవులను తిప్పారు. అక్కడ పూజలు చేసిన అనంతరం ఇంటికి చేరుకొని గాటిల్లో కట్టివేశారు. ఇంటిముందు ముగ్గులు పోటీలు నిర్వహించాఉ. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. సంక్రాంతి పండుగ రోజున పల్లెల్లో బంధువులు రాకతో కలకలలాడుతున్నాయి.

## సమావేశం సజావుగా సాగేందుకు సహకరించాలి



కురబలకోట, జనవరి 16 ప్రభాతవార్త :

ప్రజాసమస్యల ప్రస్తావనకు మండల సర్వసభ్య సమావేశం సజావుగా జరగేందుకు కూటమి నాయకులు సహకరించాలని జడ్పి సిఈఓ రవీంద్రనాయుడు కోరారు. గురువారం కురబలకోట మండల పరిషత్ కార్యాలయంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులతో సిఈఓ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తంబళ్ళపల్లె టిడిపి ఇన్‌చార్జ్ దాసరపల్లె జయచంద్రారెడ్డి మాట్లాడుతూ ఇదివరకే నిర్వహించదలచిన మండల సర్వసభ్య సమావేశాలు అడ్డుకోవడానికి గల కారణాలను వివరించారు. సమావేశాలు జరగకుండా అడ్డుకోవడం వల్ల ప్రజలకు నష్టం జరుగుతోందన్నారు. మండల స్థాయి సమావేశంలో నిర్వహించేటప్పుడు కూటమి ప్రభుత్వానికి సంబంధించిన ఐదుగురు మండల స్థాయి నాయకులను ప్రభుత్వం తరపున పాల్గొనేటట్లు చూడాలని ఆయన సిఈఓను కోరారు. సమావేశంలో సమన్వయకర్త సీడ్ మల్లికార్జునాయుడు, తహశీల్దార్ తపశ్విని, ఎంపిడిఓ గంగయ్య, ఎస్ఐ దిలీఫ్‌కుమార్, అజ్వరర్ గురువారెడ్డి, మండల కన్వీనర్ వైజి.సురేంద్ర, వైజి.రమణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు రాజంపేటలో ఏపీజీబిచే రుణ వితరణ ఆస్తుల పంపిణీ

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రాజంపేట ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 930 గంటల నుండి రుణ వితరణ ఆస్తుల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్టు రాజంపేట ఏపీజీబీ ప్రాంతీయ కార్యాలయం మేనేజర్ సుశాంత్ కుమార్ స్వారో ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమం స్థానిక ప్రజల వ్యక్తిగత, వృత్తిపరమైన అవసరాలకు సంబంధించిన రుణ సౌకర్యం అందించడంలో తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఏపీజీపీ చైర్మన్ సత్య ప్రకాష్‌సింగ్, జనరల్ మేనేజర్ రాజేందర్ పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగపరుచుకోవాలని కోరారు.

## లెక్చరర్ వెంకటరమణ మృతి

తంబళ్లపల్లె జనవరి 16 ప్రభాతవార్త :



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న ఎకనామిక్స్ లెక్చరర్ వి వెంకటరమణ (45) గుండెపోటుతో మృతి చెందాడు. సంక్రాంతి సెలవులలో వెంకటరమణ తన కుటుంబ సభ్యులతో తన స్వగ్రామం అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం ఎరుకల వారి పల్లెకు పండుగకు తరలి వెళ్లారు. గురువారం చాతిలో నొప్పి రావడంతో మెరుగైన చికిత్స కోసం కడప ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఆయనకు భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. వెంకటరమణ మృతిపై జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ అమరేంద్ర కుమార్, లెక్చరర్లు వెంకట్రాముడు, చంద్రశేఖర్, మాధవరెడ్డి, వెంకటరమణ, సురేష్, సుప్రజ, సునంద, ఉషారాణి, మోపూరిలు సంతాపం ప్రకటించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గాలివీడు, జనవరి 16(ప్రభాతవార్త):

1985-1990 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఆత్మీయ సమావేశం ఆనందోత్సాహాల నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పూర్వవిద్యార్థులు తమ గురువులతో కలిసి అలనాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. సరిగ్గా 40 సంవత్సరాల తరువాత వారంతా ఒకచోట చేరి నాటి మధురమైన స్మృతులను గుర్తుకు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఎంత ఎత్తుకు ఎదిగినా చదివిన పాఠశాల, ఉపాధ్యాయులను గుర్తించుకుని ఇలా ఆత్మీయ సమావేశం నిర్వహించడం ద్వారా మనుషులు మధ్య బంధాలు బలపడతాయన్నారు. అనంతరం నాటి ఉపాధ్యాయులను దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి విశ్రాంతి ప్రిన్సిపల్‌రామసుబ్బారెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు మల్లన్న, నరసింహారెడ్డి, శ్రీనివాసులు, భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు శివారెడ్డి, సుబ్బరాయుడు, గౌస్‌మొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు గంగమ్మ జాతర వేలం పాట

లక్కిరెడ్డిపల్లె; జనవరి 16, ప్రభాతవార్త

ఫిబ్రవరి 28, మార్చి1,2న జరగబోవు జాతర సందర్భంగా నిలిచిపోయిన మూడు రోజులు తలనీనాలు, విడి దినముల రోజున అంగళ్ల టోల్ గేట్లు, విడి దినముల రోజున టెంకాయలు పూల సామాగ్రి, విడు దినములను షామియానా సపరేట్ అంగళ్ల కలిపి నాలుగు వేలం పాటలు సరియైన వేలం పాట రానందువలన నేడు తిరిగి వేలం పాటను నిర్వహిస్తామని ఆలయ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు తెలిపారు. ఈ వేలంపాటను దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.వేలం పాటలో పాల్గొనదలిచిన వారు రూపాయలు 50,000 నగదును ముందుగా డిపాజిట్ చేసి వేలం పాటలో పాల్గొనవచ్చునని తెలిపారు. నేడు ఉదయం 10 గంటలకు ఆలయ ప్రాంగణంలో వేలంపాటను నిర్వహించినట్లు ఈవో తెలిపారు.

## సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలి



వాల్మీకిపురం, జనవరి 16 ప్రభాతవార్త :

మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని నియోజకవర్గ తెదేపా యువత ఉపాధ్యక్షుడు లంకిపల్లె మధు అన్నారు. గురువారం మండలంలోని చింతపర్తి పంచాయతీ పుల్లేటి చెరువుపల్లెలో కనుమ పండుగను పురస్కరించుకుని ఉదయం గ్రామంలోని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన మహిళలకు మధు బహుమతులను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పల్లెల్లో రోజు రోజుకు అంతరించిపోతున్న సాంప్రదాయాలు మానవతా విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందని, ప్రతి ఒకరూ జన్మభూమి పట్ల, తల్లిదండ్రులు పట్ల బాధ్యతతో మెలగాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామస్థులంతా కలిసికట్టుగా కనుమ పండుగను జరుపుకున్నారు.

## మృతదేహాన్ని వెలికి తీయండి : నల్లారి

కలకడ జనవరి 16 ప్రభాతవార్త :

ఈతకు వెళ్లే మృతి చెందిన వెంకటరత్నం మృతదేహాన్ని వెలికి తీయాలని పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కలకడ మండలం గుడిబండ గ్రామం సొక్కానివారిపల్లికి చెందిన సూరి, లత కుమారుడు వెంకటరత్నం బుధవారం గుర్రంకొండ మండలంలోని చెర్లోపల్లి క్రాస్ వద్ద ఓ క్వారీలో తన స్నేహితులతో కలిసి ఈతకు వెళ్ళగా ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది. రెండు రోజులుగా మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టిన గజ ఈతగాళ్ల సమాచారం తెలుసుకున్న పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి అన్నమయ్య జిల్లా కలెక్టర్ చమకూరి, శ్రీధర్ డిఆర్ఓతో మాట్లాడి ఎన్‌డిఆర్ఎఫ్ బృందాన్ని రప్పించి మృతదేహాన్ని బయటకు తీయాల్సిందిగా ఆయన ఆదేశాలు ఇవ్వడంతో రంగంలో దిగనున్న ఉన్నతాధికారులు మృతదేహం కోసం జల్లెడపట్టారు. విద్యార్థి వెంకటరత్నం మృతి బాధాకరమంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## మాజీ సర్పంచ్ రామ్మోహన్ మృతి బాధాకరం

కలకడ జనవరి 16 ప్రభాతవార్త :

మండలంలోని రాతి గుంటపల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ రామ్మోహన్ మృతి బాధాకరమని పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి తన ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రామ్మోహన్ మృతి చెందడం బాధాకరమన్నారు. ఆయన ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతుదేహానికి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ రామ్మోహన్ మృతి తెలుగుదేశం పార్టీకి తీరనిలోటు, మంచి నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. మీకు అన్ని విధాల పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పీలేరు, కలకడ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# పల్లె పండుగ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి



**రాయచోటి జనవరి 16ప్రభాత వార్త**

జిల్లావ్యాప్తంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను అత్యంత ప్రాధాన్యతగా వందశాతం నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాయచోటి కలెక్టరేట్ నుండి పిజిఆర్ఎస్, రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారం, ఫ్రీ హోల్డ్ భూముల పరిశీలన, ప్రభుత్వ భూముల గుర్తింపు, పల్లె పండుగ పనుల ప్రగతి తదితర అంశాలలో డివిజన్ మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్, రెవెన్యూ సదస్సులలో ప్రజల నుండి అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో తప్పనిసరి విచారణ చేయాలి. కనీసం రోజుకు ఐదు దరఖాస్తులను నాణ్యతగా పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల వారీగా అందిన దరఖాస్తులు, పరిష్కారం చేసినవి, ఇంకను పరిష్కరించాల్సినవి, పెండింగ్ ఉండడానికి గల కారణాలపై తాసిల్దార్లు, సబ్ కలెక్టర్లు మరియు ఆర్డీవోలను వివరాలు అడిగి తెలుసుకుని తగు సూచనలు జారీ చేశారు. అలాగే రీ సర్వేకు సంబంధించి. మండలంలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి, ఎన్ని జాయింట్ ఎల్పీఎంలు ఉన్నాయి, రెవెన్యూ సదస్సుల్లో అందిన జాయింట్ ఎల్పీఎంలు ఎన్ని తదితరాలలో వివరాలను అడిగి తెలుసుకుని వాటిని పిజిఆర్ఎస్‌లో వెంటనే ఆన్లైన్ చేసి, సర్వీస్ రిక్వెస్ట్ జనరేట్ చేసి నాణ్యతగా పరిష్కరించాలని సూచించారు. ఈ నెల 20 నుంచి ప్రతి మండల కార్యాలయం నుంచి ఈ ఆఫీసులోనే జిల్లా కేంద్రానికి ఫైల్స్ పంపాలని కలెక్టర్ సూచించారు. ఇందుకు తగిన విధంగా ప్రతి మండల కార్యాలయంలో ఈ ఆఫీస్ పై తాసిల్దార్, సంబంధిత సిబ్బంది వెంటనే శిక్షణ పొందాలని తెలిపారు. ఈ ఆఫీస్ ఈమెయిల్ ఐడి లు క్రియేట్ చేసుకోవాలన్నారు. అందులో ఫైల్స్ ఎలా క్రియేట్ చేయాలి ఎలా అప్లోడ్ చేయాలి, ఏ విధంగా ఫైల్స్ పంపాలన్న విషయంలో శిక్షణ ద్వారా పూర్తిస్థాయి అవగాహన పొందాలని సూచించారు. పల్లె పండుగకు సంబంధించిన పనులన్నింటినీ ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. ఎక్కడైనా ఇంకను ప్రారంభం కాని పనులు ఉన్నాయా అని ఆరా తీసి కారణాలు అడిగి తెలుసుకుని తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు జారీ చేశారు. పనుల పూర్తికి అవసరమైన చోట ఉపాధి హామీ ద్వారా అదనంగా నిధులు మంజూరు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని.. ఈ మేరకు త్వరలో అదనపు నిధులు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. పనులన్నింటినీ నాణ్యతగా పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా సిసి రోడ్లు, గోకులాలు, కాలువలు తదితర మంజూరైన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీసీలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన్ రావు, సబ్ కలెక్టర్లు మేఘస్వరూప్, నైదియాదేవి, డ్వామా పీడీ వెంకటరత్నం, పిఆర్ ఎస్ఈ దయాకర్‌రెడ్డి, జిఎస్‌డబ్ల్యూఎస్ అధికారి లక్ష్మీపతి, తాసిల్దారులు, ఎంపీడీవోలు, మండల స్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి



**రాయచోటి, జనవరి 16 ప్రభాతవార్త**

ఈనెల 16 నుండి ఫిబ్రవరి 15 వరకు జిల్లాలో నిర్వహించే జాతీయ రహదారి మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు 16.01.2025 నుండి 15.02.2025 వరకు నిర్వహించే "జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు 2025" కార్యక్రమానికి సంబంధించిన బ్యానర్లు, బుక్‌లెట్లు మరియు బ్రోచర్లను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. అన్నమయ్య జిల్లాలో నిర్వహించే జాతీయ భద్రత మాస్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ప్రజలందరికీ రహదారిపై భద్రత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రహదారులపై ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో, మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు, డిఎంహెచ్వో కొండయ్య పాల్గొన్నారు.

## ముగిసిన గుండు గంగమ్మ తల్లి జాతర

**రామాపురం జనవరి 16, ప్రభాతవార్త**



మండలంలోని గోపగుడిపల్లి కస్పాలో వెలసిన శ్రీ గుండు గంగమ్మ తల్లి జాతర గురువారంతో ముగిసింది. ఈ జాతర మంగళ. బుధ. బేస్తవారంతో జాతర ముగిసింది. మంత్రి మండపల్లి రాంప్రసాద్‌రెడ్డి బుధవారం అమ్మవారిని దర్శించుకుని ఆలయ పూజారి పందిళ్లపల్లి బలరామయ్య అమ్మవారి ఈ ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. బుధవారం రాత్రి గ్రామంలోని ఏడు చాందిని బండ్లు ఆలయం చుట్టూ చాందిని బండ్లు తిప్పారు. జాతరలో చాందిని బండ్లు తిరిగేటప్పుడు కోలాటాలు చెక్కభజనలు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి ముక్కుపుడలు ఉన్నవారు మురుకులు తీర్చుకున్నారు. జాతర సందర్భంగా ఆలయ పూజారి పందిళ్ళపల్లి బలరామయ్య జాతరకు వచ్చిన భక్తులకు ఉచితంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ ముంగర సరోజమ్మ. ఎక్స్ సర్పంచ్ ముంగర సుబ్బయ్య. ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం రాక ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**మైదుకూరు, జనవరి 16, ప్రభాతవార్త:**

కడప జిల్లా మైదుకూరు పర్యటనకు విచేయుచున్న ముఖ్య మంత్రి నారా చంద్ర బాబునాయుడు పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చెరకూరి శ్రీధర్ నాయుడు,ఎమ్మెల్సీ రామ్‌గోపాల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, సీఎంఓ ప్రోగ్రాం కమిటీ చైర్మన్ వెంకటేష్, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్ఓ విశ్వేశ్వరనాయుడు, బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్, మరియు జిల్లా స్థాయి అధికారులు, ఏర్పాటు పరిశీలనలో భాగంగా నంద్యాల రోడ్డు హెలిప్యాడ్ స్థలాన్ని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు గ్రౌండ్ ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు అధికారులకు చేశారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు ఎమ్మార్వో రాజసింహ నరేంద్ర, మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనివాసులరెడ్డి, మైదుకూరు డివిజన్ డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్, సిఐలు, ఎస్ఐలు, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సూచనల మేరకు అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలిస్తున్న టీడీపీ ముఖ్య నాయకులు.పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, ఏపీ రవీంద్ర,మిల్లు శ్రీను, మునిశేఖర్ రెడ్డి, భీమయ్య,శీర్ల నాగమోహన్, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గౌరమ్మ గ్రామోత్సవం

**రాజంపేట అర్బన్ జనవరి 16 ప్రభాతవార్త**



మూడు రోజుల పండుగ అనంతరం మహిళలు తమ తల్లి గౌరమ్మకు ఘనంగా వీడ్కోలు పలికారు. గురువారం ఎగువ బసినాయుడుగారి పల్లెలో గ్రామ మహిళలు గౌరమ్మకు గొబ్బెమ్మ పాటలతో, ఆటలతో తమ భక్తిని చాటుకున్నారు. గొబ్బెమ్మ పాటలతో గ్రామం మారుమోగింది. మహిళలు పెద్ద ఎత్తున హాజరై గొబ్బెమ్మ పాటలు పాడారు. మరోవైపు యువకులు మహిళలకు తోడుగా హర్షాతిరేఖాలు వ్యక్తం చేస్తూ కోరస్ పాడారు. గ్రామంలో పండుకు వాతావరణం నెలకొంది. సంక్రాంతి కంటే ఘనంగా గొబ్బెమ్మ గ్రామోత్సవం జరిగింది. ఇంటింటా గొబ్బెమ్మకు పసుపు,టెంకాయలు సమర్పించి తమ మొక్కు తీర్చుకున్నారు. అనంతరం గొబ్బెమ్మను ఘనంగా నిమజ్జనం చేశారు.

# డైనమేట్లు అడ్డు పెట్టుకొని రూ.50లక్షల వసూళ్లు

**పులివెందుల, జనవరి 16, ప్రభాతవార్త :**

నియోజకవర్గంలో ఏరాయిని అడిగినా, ఏ రప్పను అడిగినా మైనింగ్ దొంగ అంటే నీ పేరే చెబుతారు అని, ఎర్రచందనం దొంగ కొల్లం గంగిరెడ్డితో చేతులు కలిపి కోట్ల రూపాయలు ఆర్జించింది నీవు కాదా అని దొంగ దొంగ సిగ్గుచేటని, డైనమేట్లు అడ్డుపెట్టుకొని రూ.50 లక్షలు వసూళ్లు చేసింది నీవు కాదా అని వేముల మండల వైసీపీ నాయకుడు రామలింగారెడ్డి పై టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి ధ్వజమెత్తారు. గురువారం పులివెందుల లోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిఫిన్ బైరటీస్ కంపెనీకి 1999 నుంచి 2005 వరకు లీజుకు గనులను తీసుకువచ్చిందే మేమేనని ఏజెంట్‌గా ఉన్నది కూడా వాస్తవమని పేర్ల పార్థసారధి రెడ్డి పేర్కొన్నారు. అనంతరం వచ్చిన కాంగ్రెస్ గవర్నమెంట్ లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే ఏజెంట్ గా తనను తొలగించి ఏజెంట్‌గా వైఎస్ ప్రతాప్‌రెడ్డిని నియమించారన్నారు. అనంతరం వేములలోని టిఫిన్ కంపెనీని అడ్డుపెట్టుకొని అక్కడ ఉన్న లక్షల టన్నుల బైరటీస్‌ను అమ్ముకున్న దొంగ కూడా వేల్పుల రామునే అని అన్నారు. మేము పెద్ద మనుషులమే మా వద్దకి వచ్చే పేద వారి అవసరాలను తీర్చడం కోసం తాము పెద్దవారమేనని, మమ్మల్ని చంపడానికి వచ్చినప్పుడు మా ప్రాణ రక్షణ కోసం మాత్రమే తాము దేనికైనా సిద్ధమని అంతే తప్ప ఇతరుల పైకి పేదల పైకి నీలాగ అన్యాయంగా వెళ్ళమని అన్నారు. మీ నాన్నను చంపిన వారితో కాళ్ళ బేరానికి వెళ్లి డబ్బు కోసం కక్కుర్తి పడ్డ నువ్వు కూడా మా గురించి మాట్లాడటం విడ్డూరంగా వుందని, నీలాగా డబ్బు కోసం పరువును కూడా అమ్ముకునే నీచ స్థాయికి దిగజారిన వాడివి అని ఎద్దేవా చేశారు. ఎర్రచందనం దొంగ కొల్లం గంగిరెడ్డి తో నీవు చేతులు కలిపింది వాస్తవం కాదా అని అన్నారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌లో నువ్వు కోట్ల రూపాయలు ఆర్జించింది వాస్తవం కాదా అని నిలదీశారు. డైనమేట్లు పేలడం వల్ల వేల్పులలోని కొన్ని ఇండ్లు కదులుతు



న్నాయన్న నెపాన్ని చూపి వారి వద్ద నుంచి రూ. 50 లక్షల నువ్వు అక్రమంగా వసూళ్లు చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తను మైనింగ్ చేయలేదని తన పిల్లల మీద గాని వెంకటేశ్వర స్వామి గుడి కానీ వరసిద్ధి వినాయక గుడి వద్ద గాని వచ్చి ప్రమాణం చేయాలని ఆయన సవాల్ విసిరారు. మైనింగ్‌లో లీజులు లేకపోయినా ముగ్గురాయి తవ్వుకున్న చరిత్ర మీది కాదా అని ఆయన అన్నారు.

## సిసిరోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ



**మదనపల్లె, జనవరి 16 ప్రభాతవార్త :**

రూరల్ మండలంలోని కురవంక, కోళ్ళబైలు గ్రామ పంచాయితీలో గురువారం ఎమ్మెల్యే షాజహాన్‌బాషా సిసిరోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్‌లు గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. రూ.1.5కోట్లతో 16 సిసిరోడ్లుకు భూమిపూజ చేయడం జరిగిందన్నారు. ప్రజా అవసరాల మేరకు రోడ్లు, కల్వర్టులు, కాలువలు నిర్మించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే రూరల్ మండలంలో పలు గ్రామాల్లో ఎన్ఆర్ఈజిఎస్ పథకం కింద పల్లెపండగ పేరుతో రూ.4.5కోట్లతో సిసిరోడ్లు వేయడం జరిగిందన్నారు. అదే విధంగా 25గోకుల్‌షెడ్లు నిర్మించడం జరిగిందన్నారు. వేంపల్లి బిటిరోడ్డు రూ.1.5కోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు. పట్టణంలో కూడా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ తాజ్‌మస్రూన్, నాయకులు బెల్లెరెడ్డిప్రసాద్, వినోద్, రాజునాయుడు, రాటకొండ శ్రీనివాసులునాయుడు, జేసిబి మధు, వేణు,మార్వారి గాంధీ, పూలకుంట్ల హరిబాబు, రమేష్, ఉపసర్పంచ్ భారతి, జివి.రమణ, శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

### 90 శాతం సబ్సిడీతో

# సోలార్ పెన్సింగ్ అందించాలి

**చిట్వేలి, జనవరి 16, ప్రభాతవార్త:**



వ్యవసాయ పంటలను కోతులు, పందులు ధ్వంసం చేస్తున్నాయని, ప్రభుత్వం రైతులందరికీ 90 శాతం సబ్సిడీతో సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటుకు తోడ్పాటు అందించాలని రైతు నాయకులు మలిశెట్టి జతిన్ విజ్ఞప్తి చేశారు. గురువారం వెంకటరాజు పల్లి నందు తాను మాట్లాడుతూ వాణిజ్య పంటలైన అరటి, బొప్పాయి, మామిడి పంటల రైతులకు అడవి పందులు, కోతుల నుంచి తీవ్రంగా ఇబ్బంది ఎదురవుతూ ఉందన్నారు. కొందరు రైతులు వీటిని నిరోధించలేక వ్యవసాయాన్ని మానివేశారని వాపోయారు. రైతులందరికీ మేలు చేసే సోలార్ ఫెన్సింగ్ సబ్సిడీ విధానాన్ని వెంటనే అమలుపరచాలని డిమాండ్ చేశారు. వీటి చేత ఇప్పటివరకు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని కోరారు.

## మారుమూల గ్రామాలలో సంక్రాంతి సంబరాలు

**తంబళ్లపల్లె జనవరి 16 ప్రభాతవార్త ః**



మండలంలో పలు పంచాయతీలలో గురువారం సంక్రాంతి పండుగ వైభవంగా నిర్వహించుకున్నారు. మారుమూల ప్రాంతాలలో సంక్రాంతి పండుగ తమకు అనువైన రోజున సంక్రాంతి చేసుకోవడం ఆనవాయితీ. మండలంలోని రేణిమాకులపల్లి, ఎద్దుల వారి పల్లెతో బాటు పలు పంచాయతీలలోని మారుమూల ప్రాంతాలలో సంక్రాంతి తో పాటు కనుమ పండుగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఉదయం తమ పంట పొలాల్లో నాగళ్ళు, వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లను ప్రత్యేక పూజలు చేసి భవిష్యత్తులో పాడిపంటలతో ప్రతి ఒక్కరు సుభిక్షంగా ఉండాలని ప్రార్థనలు చేశారు. ఇక గ్రామాలలో అక్కడక్కడ కానోస్తున్న స్థానిక దేశీయ పశువులను అలంకరించి ఊరేగింపులు నిర్వహించి పండిన పంట ధాన్యాలను తినిపించి చిట్లా కుప్ప వద్ద కాటమరాజుకు పూజలు చేసి చెట్లా కుప్ప చుట్టూ పశువులను మూడు మార్లు తిప్పి ఇండ్లకు తరలించారు. పండుగ సందర్భంగా ఇంటిల్లిపాది రకరకాల పిండి వంటలు వచ్చిన బంధువులను, స్నేహితులను విందులు కు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇతర ప్రాంతాల్లో ఉద్యోగాలు, ఉపాధికి వెళ్ళిన వారు తరలి రావడంతో గ్రామసీమలు జనాలతో కళకళలాడాయి.

## ఘనంగా పెన్నమ్మ చెంతకు గౌరీదేవి అమ్మవారు

**సిద్దవటం, జనవరి 16, ప్రభాతవార్త:**



సిద్దవటం మండలంలోని నేకనాపురం గ్రామం ఎస్సీ కాలనీలో గురువారం సంక్రాంతి వేడుకల్లో భాగంగా గంగమ్మ ఆలయం నుంచి గ్రామం పురవీధుల్లో గ్రామోత్సవం వైభవోపేతంగా కొనసాగింది. గ్రామస్థులు అమ్మవారికి కాయ, కర్పూరం సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈశ్వర్‌రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొని పెన్నమ్మ ఒడిలోకి గౌరీదేవి అమ్మవారిని పెన్నానదిలో నిమజ్జనం చేశారు. మరియు మండలంలోని బొగ్గిడివారిపల్లె గ్రామంలో అమ్మవారిని పురవీధుల్లో గ్రామోత్సవం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ సంప్రదాయంగా సంక్రాంతి పండగ వేడుకల్లో భాగంగా పురాతన సంప్రదాయాలతో ప్రతి సంవత్సరం వైభవంగా గ్రామోత్సవం జరిపి అనంతరం గ్రామంలో ఉండే బావిలో నిమజ్జనం చేస్తామని తెలిపారు.

## కనుమరుగవుతున్న శీకాయ

**రామసముద్రం, జనవరి 16 ప్రభాతవార్త :**



రకరకాల షాంపూలు మార్కెట్‌లోకి రావడంతో శీకాయ, కుంకుడుకాయల పొడితో తల స్నానం చేయడం కనుమరుగు అవుతోంది. షాంపూలు వినియోగంలోకి రాకమునుపు తల స్నానం అంతా వీటి రసంతోనే చేసేవారు. గ్రామాలతో పాటు పట్టణ వాసులు వీటిపైనే ఆధారపడేవారు. అప్పట్లో ఎక్కడ చూసినా వ్యవసాయ గట్లు, కటవలు, భంజర భూముల్లో శీకాయ తోపులు, కుంకుడుకాయల చెట్లు ఉండేవి. మామూలుగా జనవరి మాసంలో శీకాయ దిగుబడి వచ్చేవి. కోత కోసిన శీకాయను ఎండబెట్టి మిషన్‌లో పొడి చేసి ఇంటిలో బద్రపరుచుకునేవారు. ఎప్పుడు తల స్నానం చేయాలన్నా ఈ పొడిని ఉపయోగించేవారు. దీని వల్ల వెంట్రుకలు రాలకపోవడం, చుండ్రు కనుమరుగు కావడం, కళ్ళు ఆరోగ్యంగా ఉండడం వంటి ప్రయోజనాలు ఉండేవి. రాను రాను శీకాయ, కుంకుడుకాయ వినియోగం తగ్గుతూ వస్తంది. మార్కెట్‌లో ఉన్న పలు రకాల షాంపూలు వినియోగంలోకి రావడంతో నాటి శీకాయ, కుంకుడుకాయ కనుమరుగు అయ్యింది. ఎక్కడో అరుదుగా మాత్రమే ఈ చెట్లు ఉన్నాయి. మదనపల్లె, రామసముద్రం ప్రాంతాల్లో అక్కడక్కడా మాత్రమే ఈ చెట్లు దర్శనమిస్తున్నాయి.

# అధిక వేగం అనర్థ దాయకము



**బద్వేలు, జనవరి 16 ప్రభాతవార్త**

అధిక వేగం అనర్థదాయకమని, ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ జాగ్రత్తగా వాహనాలు నడపాలని బద్వేలు అర్బన్ సిఐ రాజగోపాల్ సూచించారు.గురువారం పట్టణంలోని ఆటో డ్రైవర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. వేగం పనికి రాదని, మద్యం సేవించి వాహనాలు నడప రాదని, అందరు తప్పక డ్రైవింగ్ లైసెన్స్ లు కలిగి ఉండాలని ,ట్రాఫిక్ రూల్స్ అందరు పాటించాలని తదితర సూచనలు చేశారు. ముఖ్యంగా ట్రాఫిక్ కు అంతరాయం కలిగించకుండా ఉండాలని, ఎక్కడపడితే అక్కడ ఆటోలు ఆపి ప్రయాణికులను ఎక్కించుకోరాదని సూచించారు. అంతేగాక ఆటోలలో ఎక్కువ సౌండ్ పెట్టి పాటలు పెట్టడం, తక్కువ వయసున్న వారు ఆటో నడపడం లాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పంట నష్టాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్



**చిట్వేలి,జనవరి 16,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఎం. రాచపల్లి గ్రామం నందు అడవి పందుల విధ్వంసం వల్ల నష్టపోయిన బొప్పాయి పంటను గురువారం ప్రభుత్వ విప్, శాసనసభ్యులు అరవ శ్రీధర్ పరిశీలించారు. 5800 మొలకలు నష్టపోయిన ఈశ్వర్ రాజును, 15000 మొలకలు నష్టపోయిన పెంచలరాజు లను పరామర్శించారు. జరిగిన నష్టాన్ని అధికారులకు వివరిస్తూ వెంటనే రైతులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే అరవ శ్రీధర్, యువనాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి సూచించారు. కార్యక్రమంలో ఎమ్మార్వో మోహన్ కృష్ణ, వ్యవసాయ,అటవీ శాఖ, రెవిన్యూ అధికారులు ,బాధిత రైతులు, గ్రామస్తులు, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సమయపాలన దిశగా విధులకు హాజరుకాని గ్రామ సచివాలయ సిబ్బంది

**సిద్దవటం జనవరి16 ప్రభాత వార్త:**

మండలంలోని జ్యోతి గ్రామ సచివాలయంలో సిబ్బంది మొత్తం11 ఉద్యోగస్తులు ఉండగా గ్రామపంచాయతీ సెక్రటరీ, యాకూబ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, నందిని, వెల్ఫేర్ అసిస్టెంట్ అసరీన్, ఉద్యోగులు మాత్రమే సమయపాలన దిశగా హాజరయ్యారు మిగతా7 గురు ఉద్యోగస్తులు విధులకు హాజరు కాలేదు పంచాయతీ సెక్రెటరీ మాట్లాడుతూ, సచివాలయ, సర్వేయర్, మన్సూర్ అనే ఉద్యోగి లీవ్‌లో ఉన్నారని తెలియజేశారు. సంక్రాంతి సెలవులు రాష్ట్ర ప్రభుత్వం గత మూడు రోజులు ఇచ్చిన ఉద్యోగులు పనితీరు పట్ల ఆ ప్రాంతవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు.సచివాలయ ఉద్యోగుల విషయమై ఎంపీడీవో ఫణి రాజకుమారి వివరణ కోరగా విధులకు హాజరు కాని ఉద్యోగులపై విచారించి కఠినమైన చర్యలు తీసుకుంటానన్నారు.



### జంప్ రోప్‌లో రాణించిన

# రామిరెడ్డి ప్రసన్న కరువైన ఆదరణ

**వేంపల్లి, జనవరి 16, ప్రభాతవార్త :**



మండలంలోని ముత్తుకూరు గ్రామంలోని రైతు కుటుంబానికి చెందిన రామిరెడ్డి ప్రసన్న జంప్ రోప్‌లో ప్రతిభ చూపి అందరి ప్రశంసలు పొందింది. ముత్తుకూరు గ్రామానికి చెందిన రామిరెడ్డి చంద్ర ఓబుల్ రెడ్డి, రామలక్షుమ్మల కుమార్తె రామిరెడ్డి ప్రసన్న విద్యార్థి దశ నుండి క్రీడల పట్ల ఆసక్తిని కనపరిచేది. ప్రసన్న క్రీడా ప్రతిభను గుర్తించిన సింహాద్రిపురం మండలం కస్తూరి బా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థి ప్రసన్నను ప్రోత్సాహించి క్రీడల్లో ప్రతిభ చూపే విధంగా తీర్చిదిద్దారు. అప్పటినుంచి జంప్ రోప్ లో రాణిస్తూ జిల్లా స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు గుర్తింపు పొందింది. పలు సార్లు జరిగిన పోటీల్లో విజయం సాధిస్తూ వస్తున్నది. కానీ విద్యార్థి ప్రసన్నకు ప్రోత్సాహం లేకపోవడంతో పాటు ఆర్థికంగా వెనుకబడి ఉండడంతో ఈమె మరింత క్రీడల్లో రాణించేందుకు ఇబ్బందికరంగా మారింది. ఆర్థికంగా ప్రోత్సహిస్తే ప్రసన్న దేశానికి మరిన్ని బహుమతులు తెచ్చే అవకాశం ఉంది. పేద రైతు కుటుంబం కావడంతోనే ప్రోత్సాహం చాలా తక్కువగా ఉందని ఎవరైనా దాతలు.. ఈమెను ప్రోత్సహిస్తే జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి కూడా మంచి పేరు తెస్తుందని పలువురు క్రీడాకారులు అంటున్నారు. ఇటీవల నేపాల్ లో జరిగిన ప్రపంచ స్థాయి ఆటగాల్లతో పోటీపడి తన సత్తా చాటి మొదటి స్థానంలో గోల్డ్ మెడల్ సాధించింది. ఈమె మరింత రాణించాలంటే ఆర్థికపరమైన ప్రోత్సాహం కల్పించాలని దాతలు ఎవరైనా ఇలాంటి క్రీడాకారుల పట్ల వారికి చేయూత కల్పించాలని కోరుతున్నారు.

# వాసవి అపార్ట్‌మెంటులో ముగిసిన సంక్రాంతి సంబరాలు

**బద్వేలు అర్బన్, జనవరి 16 (ప్రభాతవార్త ):**



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని వాసవి ఎన్‌క్లేవ్అపార్ట్‌మెంటులో సంక్రాంతి పండుగను అపార్ట్‌మెంటు వాసులందరూ మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అపార్ట్‌మెంటు అధ్యక్షులు పీవీఎన్.ప్రసాద్, సెక్రెటరీ తుమ్మలపెంట సురేష్‌బాబు, ట్రెజరర్ దొంతంశెట్టి కిశోర్‌కుమార్, నిర్వాహకులు కేవీ.సుబ్బారావు, ముచ్చర్ల సుధాకర్‌లతోపాటు పలువురి ఆధ్వర్యంలో అంబరాన్నంటేలా ఒక్కోరోజు ఒకొక్క కార్యక్రమాన్ని సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. చివరి రోజు పలువురు మహిళలు, చిన్నారులు అపార్ట్‌మెంటు వాసులు ఒకేచోట ఉదయం నుంచి రాత్రి వరకు అల్పాహారం మరియు విందు బోజనాన్ని స్వీకరిస్తూ పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ సంక్రాంతి పండుగ భావితరాలకు గుర్తుండిపోయేలా నిర్వహించారు. ఈ సందర్భంగా అపార్ట్‌మెంటు అధ్యక్షులు పీవీఎన్.ప్రసాద్,కేవీ.సుబ్బారావు, వనితాక్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనమ్మతో పాటు పలువురు మాట్లాడుతూ దక్షిణ భారత్‌లోని అన్ని రాష్ట్రాలలో హిందువులందరూ జరపుకునే అతి పెద్ద పండుగ సంక్రాంతి అని ,సంప్రదాయ పండుగలలో సంక్రాంతికి ఎంతో విశిష్టత, ప్రాముఖ్యత ఉందన్నారు. అన్ని పండుగలు సాధారణంగా జరుపుకుంటే సంక్రాంతి పండుగ మాత్రం సూర్యగమనం ఆధారంగా జరుపుకుంటారన్నారు.ఈ పండుగ నెల రోజుల ముందే మొదలవుతుందని, ప్రతి ఇంటి ముందే వేకువ జామునుంచే రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మలతో స్వాగతం పలుకుతారన్నారు. ఇంటిల్లిపాది మిగతా రోజులలో ఎక్కడ ఉన్నా సరే ఈ పండుగకు ఇళ్లలో వాలిపోతారని,పిండివంటల తయారీకి పండుగకు పది రోజుల ముందే పండుగ హడావుడి మొదలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ మాజీ అధ్యక్షులు చాటకొండు వెంకటసుబ్బయ్య, కొప్పరపు నాగేంద్ర,మదుళ్లపల్లె సునీల్‌కుమార్, చింతకుంట క్రిష్ణమూర్తి, దొంతంశెట్టి అఖిల్, కొప్పర్తి రాధయ్య, పెసల సుబ్రమణ్యం, తుమ్మలపెంట జయప్రదా దేవి కె. శ్రీదేవి,మదుల్లపల్లె లక్ష్మి, తులసి సుబ్బరత్నమ్మ, హర్షిణి, ముచ్చర్ల శాంతమ్మ, సుజాత,శర్వాని కుమారి, సుభాషిణి, లక్ష్మి, అనిలాదేవి, డాక్టర్ పవిత్ర, శిరీష, పాటు పలువురు అపార్ట్‌మెంటువాసులు పాల్గొన్నారు.

## కర్బూజ...అమ్మకాలు జోరు

**రామసముద్రం, జనవరి 16 ప్రభాతవార్త :**

వేసవి రాకమునుపే కర్బూజ కాయలు అమ్మకాలు జోరందుకొన్నాయి. రామసముద్రం బస్టాండు ప్రధాన కూడలి అయిన బెంగుళూరు రోడ్డు, టిటిడి కళ్యాణ మండపం రోడ్డు, బస్టాండు సర్కిల్ కూడలి ప్రాంతాల్లో కర్బూజ కాయలను స్థానిక వ్యాపారులు అమ్మకానికి ఉంచారు. జిల్లా, మండల, కర్నాటక రాష్ట్రంలో రైతులు సాగుచేసిన కర్బూజలను ఇక్కడి వ్యాపారులు తీసుకువచ్చి బస్టాండుప్రాంతంలో అమ్మకానికి ఉంచుతున్నారు. కేజి ధర రూ. 20నుండి 30 వరకు అమ్ముతున్నారు. ఒకొక్కకాయ బరువు సుమారు 5నుంచి 15కేజీల వంకు ఉన్నాయి. ఎంతో నాణ్యతగా, రుచికరంగా ఉండడంతో పలువురు కొనుగోలు చేస్తున్నారు. ఈ కర్బుజ కాయలు జూన్ వరకు అందుబాటులో ఉంటాయి. వేసవిలో వీటిని తినడం వల్ల ఎంతో ఆరోగ్యంగా ఉంటుందని డాక్టర్లు చెబుతున్నారు.

